ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్ ను నమ్మే రోజులు పోయాయి

రెబ్బెన, నవంబర్ 25 : రైతులు కాంగ్రెస్‌ను నమ్మే రోజులు ఎప్పుడో పోయాయి. రైతును రాజును చేసిన సీఎం కేసీఆర్ రైతుకు అండగా ఉన్నాడు. రైతులకు కేసీఆర్ మాత్రమే న్యాయం చేస్తాడు. ఇతర పార్టీల మాటలు నమ్మి రైతులు మోసపోయి గోస పడొద్దు. కాంగ్రెస్‌ను నమ్మితే దళారీ రాజ్యం వస్తుంది. కేసీఆర్ సారు రైతులందరూ సల్లగా ఉండాలని 24గంటలు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడంతో పాటు రైతుబంధు ఇస్తున్నడు. రైతులకు రైతుబంధు తో పాటు పింఛన్ ఇచ్చి దేవున్ని లెక్క చూసుకుంటున్న కేసీఆర్ కే మా ఓటు. వ్యవసాయ చేసే వాడికే ఎన్ని గంటలు కరెంట్ కావాలి. ఎన్ని హెచ్‌పీల మోటార్ కావాలో తెలుస్తది. వ్యవసాయం తెలియని కాంగ్రెస్ వాళ్లకు ఎమి తెలుస్తది.

పుప్పాల లక్ష్మి-రైతు(తక్కలపల్లి గ్రామం-రెబ్బెన మండలం)

నిండా మునుగుడే అయితది..

రెబ్బెన, నవంబర్ 25: రైతన్నలు కాంగ్రెస్సోళ్లకు ఓటేస్తే నిండా మునుగుడే. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. కరెంట్ ఎప్పుడు వస్తదో ఎప్పుడు పోతదో తెల్వక బాలా కష్టాలు పడ్డాం. కరెంట్ కోసం జాగారం చేసి కంటి నిండా నిద్రపోని రోజులు ఉన్నయ్. ఎంతో మంది రైతులు విద్యుత్ షాక్‌కు గురై ప్రాణాలు వదిలిన ఘటనలు ఎన్నో ఉన్నయ్. ఇప్పుడు అలాంటి బాధలు లేవు. కేసీఆర్ సర్కారు 24గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో రాత్రి వేళ్లల్లో బావుల వద్దకు వెళ్లే బాధలు లేవు. చేన్లకు ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే మోటార్లు ఆన్‌చేసి పంటలకు నీరందిస్తున్నం. మాకు మూడు గంటల కరెంటొద్దు మోటర్లకు మీటర్లు వద్దు. కేసీఆర్ సర్కారు రైతులకు ఏది అవసరం ఉంటే అది టైంకు అందించి పంటలు మంచిగా పండేలాగా ప్రోత్సహిస్తున్నది. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న కేసీఆర్ సర్కారుకే మా మద్దతు. **- సంగెం విలాస్-రైతు, తక్కలపల్లి**

ధరణి లేకుంటే మళ్లీ పైరవీలే

రెబ్బెన, నవంబర్ 25 : ధరణి లేకుంటే మళ్లీ పైరవీలే నడుస్తాయి. కాంగ్రెస్ హయాంలో భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రోజంతా గడిచేది. అదే ఇప్పుడు 10నుంచి15 నిమిషాల్లో జరుగుతుంది. సీఎం కేసీఆర్ సారు సులువుగా తహసీల్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్‌తో పాటు మ్యుటేషన్ చేయిస్తుండడంతో రైతులకు కష్టాలు తప్పాయి. గతంలో భూములు కొనేది ఒకేత్తు అయితే పట్టాలు చేయించుకునుడు మరో ఎత్తులా ఉండేది. దీంతో ఏండ్లకేండ్లు కార్యాలయాల చుట్టూ తిరిగినా పట్టాలు కాకుండానే రైతులు చనిపోయిన సందర్భాలు ఎన్నో ఉన్నయ్. నాకు తక్కలపల్లి, సీతానగర్ శివారుల వ్యవసాయ భూమి ఉంది. ధరణి వల్ల టైం ప్రకారం రైతుబంధు వస్తుంది. ధరణిని తొలగిస్తే రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదు. కాంగ్రెస్ ను నమ్మితే మళ్లీ పాత రోజులే వస్తయని వాళ్లందరికీ తెలుసు.

- పుప్పాల రాకేశ్, రైతు, తక్కలపల్లి

రాత పూతలు లేకుండా కౌలుకు ఇస్తున్నం..

బెజ్జూర్, నవంబర్ 25: గతంలో భూములను కౌలుకి యివ్వాలంటే చాలా భయమేసేది. ఎందుకంటే కౌలుకు తీసుకున్నవారే ఒక్కో సారి పట్టాలు చేసుకునేవారు. అందుకే బాండు పేపరుపై రాతలు, పూతలు చేసుకొని కౌలుకు ఇచ్చేవారు. కానీ కేసీఆర్ సారు ధరణి పెట్టాక కౌలుకు ఇచ్చేవారికి ఎలాంటి భయం లేకుండా అయ్యింది భూమిని పట్టే దారు సాగు చేసినా, కౌలుదారు సాగు చేసినా అనుభవదారు, కౌలు దారు అష్టన్న ధరణిలో లేవు. దీంతో పట్టేదారుకు ఎలాంటి భయం లేకుండా పోయింది. పట్టేదారుకు తెలియకుండా భూమి ఎవరికీ పట్టా కాదని రైతులుకు ధరణి ద్వారా సొలతయ్యింది. ఇగ మునుపటి కాలంలో ఉన్న ఇబ్బందులన్నీ ధరణి దెబ్బతో మాయమైనయ్. ఎంతో కష్టపడే రైతులు భూమి సంపాదిస్తే పాపం పట్టేదారుకు తెలియకుండానే ఎవడో పట్టా చేసుకోవడం చాలా అన్యాయమైన పనులు ఉండే వాటికే ధరణి చెక్ పెట్టింది.

- సద్మిక ముస్లిబాబా, కుకుడ

ధరణి ఎత్తేస్తే విధ్వంసమే..

పాత పద్ధతొస్తే పల్లెల్లో నిత్యం భూ తగాదాలే..

● కాంగ్రెసోళ్ల భూమాత పోర్టల్ సంపాదించుకోవడానికేనా.. ● సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణే బాగుందంటున్న రైతులు

తెలంగాణ వ్యవసాయ రంగంలో విధ్వంసం సృష్టించేందుకు కాంగ్రెస్ కత్తులు నూరుతున్నది. ధరణిని రద్దు చేసి రాక్షస ఆనందం పొందాలని చూస్తున్నది. అది రైతులకు చేసే మంచి వాళ్లకేం ఎరుకైతలేదు. గీప్పుడు మా భూముల్లు ఎట్లాండే ఇబ్బందే లేదు. టైమ్‌కు రైతుబంధు పడుతాంది. టైమ్‌కు విత్తనాలు, ఎరువులు అందుతున్నయ్. పండేన పంటను కొనుగోలు కూడా చేస్తున్నరు. గీవన్నీ కాంగ్రెసోళ్లు ఉన్నప్పుడే యాదున్నయ్. ఇప్పుడు అన్ని అచ్చినయ్. కాంగ్రెసోళ్లు ఉన్నప్పుడు ఇయ్య చేతగానోళ్లు గీప్పుడొచ్చి.. ధరణిని రద్దు చేస్తాం.. భూముల్లో పంచాయితీలు పెడతాం. అధికారులకు అకార్డులు రాసే అధికారం ఇస్తాం. కౌలుదారులకాలం పెట్టి మళ్ల గోస పెడతాం అని చెప్తున్న కాంగ్రెసోళ్ల మాటలకు భయమైతాంది. మళ్ల పాత రోజులు వత్తయంటే ఉరుకుంటమా.. వచ్చేటోళ్లను తరుమికొట్టం.. ఎరువులు, విత్తనాలు లెస్సు కట్టే రోజులు.. మా భూమిని ఇంకొని పేరు మీద రాసి కోర్టుల చుట్టూ, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పే రోజులు మాకొద్దు.. అని రైతులు మండేపడుతున్నారు. పూటకో మాట.. రోజుకో ముచ్చట మారుస్తున్న కాంగ్రెస్‌తో ఎన్నటికున్నా దేంజరే అంటున్నరు. ఇప్పుడున్న వ్యవస్థే మంచిగ ఉన్నదని, మా భూములు మాకు ఉన్నయని చెప్తున్నరు. ఇది గిట్లనే ఉండాలంటే మరోసారి బీఆర్ఎస్ సర్కార్ రావాలని ముక్తకంఠంతో నినదిస్తున్నరు.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)

ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ పాత కథే.

కెరమెరి, నవంబర్ 25 : ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ పాత కథనే మొదలవుతది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆలోచన చేసి కొత్త పద్ధతి తీసుకొచ్చారు. దీని వల్ల రైతుకు కష్టం లేకుండా మీ సేవకు వెళ్లి స్లాట్ బుక్ చేస్తే చాలు తహసీల్ కార్యాలయానికి వివరాలు పోతయ్. ఆ తర్వాత ధరణి ఆఫీస్‌కు వెళ్లి బయోమెట్రిక్ చేస్తే చాలు పట్టా మన పేరు మీద మారుతుంది. ఇలాంటి సులభమైన పద్ధతిని మారుస్తమని కాంగ్రెసోళ్లు అంటున్నరు. మరి మళ్లీ పట్వారీలు, గిర్దావర్ చుట్టూ తిరుగాల్సిందేనా. డబ్బుల లేరం మాట్లాడుడే అయితది. నిజంగా కాంగ్రెస్ వస్తే అన్ని పాత పద్ధతులే తెస్తరు. అప్పుడు తిప్పలు పడ్తాం.. మళ్లీ అలానే తిప్పలు పడేలా చేయాలని చూస్తే ఎవ్వరూ ఒప్పరోరు. **- ఆత్రం ముత్తు, కొలాంఝరి**

3 గంటలతో ఓరిగేదేమి లేదు..

కెరమెరి, నవంబర్ 25 : 3 గంటల కరెంటుతో ఒరిగేదేమి లేదు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి రైతులే గణపాఠంచెబుతరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కరెంట్ కష్టాలు తీరాయి. ఇప్పుడు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతోంది. దీంతో ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు చేనుకెళ్లి పంటలకు సాగునీళ్లు అందిస్తున్నం. ప్రస్తుతం రైతులందరూ తెలంగాణ సర్కార్ పాలనలో సుఖంగా ఉన్నారు. 24 గంటల పాటు ఉచిత కరెంట్ ఇవ్వడంతో పాటు వ్యవసాయానికి పెట్టుబడి సాయం కూడా అందిస్తున్నరు. మళ్లీ బీఆర్ఎస్‌కే ఓటు వేసి కేసీఆర్ సారునే ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటం. **- షేక్ కలీం, ధనోర**

రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్‌కు లేదు..

కెరమెరి, నవంబర్ 25 : తెలంగాణ రైతులను సంతోషంగా ఉండడం కాంగ్రెసోళ్లకు నచ్చడంలేదు. సంతోషంగా వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న రైతులను ఇబ్బందులు పెట్టేలా కాంగ్రెసోళ్లు మాట్లాడుతుండ్రు. అది కరెక్ట్ కాదు.. కాంగ్రెస్ వస్తే పంటలు ఎండిపోయి మళ్లీ కష్టాలు మొదలొతాయి. రైతుల బాగు కోసం కేసీఆర్ సార్ ఇంత మంచిగా చేస్తుంటే వాళ్లకు కండ్లు మండుతున్నయ్. గతంలో పాలించింది వారేకదా. అప్పుడు పద్ధతి మారలేదు, ఇప్పుడు కూడా అంతే ఉంది. ఎన్నో ఇబ్బందులు పడ్డ మాకు తెలంగాణ సర్కార్ వచ్చాకే మా బతుకులు బాగుపడుతున్నయ్. ఏ సమస్య లేకుండా రెండు పంటలు పండిస్తూ పిల్లాపాపలతో హాయిగా ఉన్న సమయంలో అడ్డగోలు మాటలు మాట్లాడితే ఏ రైతు కూడా కాంగ్రెస్‌కు ఓటేయారు. రైతులను అక్కున చేర్చుకొని అండగా నిలిచిన కేసీఆర్‌నే గెలిపించుకుంటం. **- టేకం మానిక్‌రావ్, శివగూడ**

10 హెచ్‌పీ మోటర్‌తో అదనపు భారం..

కెరమెరి, నవంబర్ 25 : 10 హెచ్‌పీల మోటర్‌తో రైతులకు అదనపు భారం పడుతుంది. ఉన్న మోటర్‌తో పంటలకు ఎప్పుడు కావాలంటే అప్పుడు నీళ్లు అందుతుంది. 3 గంటల్లో 10 హెచ్‌పీల మోటర్ నడిపితే ట్రాన్స్‌ఫార్మర్ ఆగుతదా.? నీళ్లు ఒకే సైడ్ కాకుండా వేర్వేరూ పక్కల నీళ్లు అందించాలి. దానికి మోటర్ ఆపి, పైపులు మార్చాల్సి ఉంటది. అలాంటప్పుడు పైపులు మార్చడానికే గంట సమయం పడుతుంది. ఆ లోపు కరెంట్ పోతది అప్పుడు ఏం చేయాలి. 10 హెచ్‌పీ మోటర్ పెడితే చిన్న కేసింగ్‌తో వేసిన బోర్లు ఆగుతాయా..? కూలిపోయి మోటర్లు కొలప్స్ అయ్యే ప్రమాదం ఉంది. ఇవ్వన్నీ తెలియకుండా గాలి మాటలు మాట్లాడితే ఎవరు నమ్ముతారు. 3 గంటలు ఏకాలంలో అన్ని మోటర్లు వేస్తే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోదా.! అయిన విద్యుత్ సరఫరా ఉన్న సమయంలో ఉంటే సరే.. వేరే పని ఉండి చేనుకు పోలేకపోతే ఆ రైతు పరిస్థితి ఏంటి..? **-కుంచపు లక్ష్మణ్, నెహ్రూనగర్(కెరమెరి)**

ధరణి ఎత్తేస్తే దోపిడే..

కాగజ్‌నగర్, నవంబర్ 25 : కాంగ్రెసోళ్లు ధరణి పోర్టల్ ఎత్తేస్తమని చెబుతున్నరు. ఇగ మళ్లీ పాత కష్టాలు తెస్తమని అధికారంలోకి రాకముందే అంటున్నరు. పటేల్, పట్వారీల కాలం వస్తే ఇగ దోపిడి మొదలవుతుంది. ఏ చిన్న పని కావాలన్నా రోజుల తరబడి పట్వారీల ఎంబడి తిరగాల్సిందే. భూమి అమ్మినా, కొన్నా పట్టా చేసుకోవడానికి నెలల తరబడి కార్యాలయాల చుట్టు తిరగాల్సిందే. పని కోసం కార్యాలయం చుట్టూ తిరిగిన లంచాలు ఇవ్వనిదే అధికారులు పనులు కూడా చేయకపోతుండే. అలాంటి వ్యవస్థను రూపుమాపి ముఖ్యమంత్రి కేసీఆర్ సారు ఆన్‌లైన్ ధరణి పోర్టల్ అమలు చేసి రైతులకు ఎంతో మేలు చేసిండు. పైరవీల లేకుండా, లంచాలు ఇవ్వకుండానే పారదర్శకంగా భూముల రిజిస్ట్రేషన్లు అవుతున్నయ్. భూములకు రక్షణ ధరణితోనే సాధ్యం. పట్టా మార్చిడి చేయాలంటే క్షణాల్లో అవుతుండి. పహాణీలు సైతం క్షణాల్లో తీసుకోచ్చు. గ్రామాల్లో భూ గొడవలు సైతం తగ్గుముఖం పట్టాయి. కేసీఆర్ సార్ అన్ని విధాల ఆలోచన చేసే ధరణి పోర్టల్ అమలు చేసిండు. **- కే వెంకన్న, వ్యవసాయ రైతు, కాగజ్‌నగర్**

ధరణి పోర్టల్ తీసేస్తే మళ్లీ పాత కథే..

వాంకిడి, నవంబర్ 25 : ధరణి పోర్టల్‌తో నిమిషాల్లోనే భూ రిజిస్ట్రేషన్లు అవుతున్నయ్. సమైక్య పాలనలో ఎమ్మార్వో, సిబ్బందితో ఎన్నో ఇబ్బందులు పడ్డం. భూమిపై ఒకరు సాగవేస్తే, రికార్డుల్లో మరొకరి పేరే ఉండేది. మూడెకరాల భూమి ఉంటే రికార్డుల్లో రెండు స్థల ఎకరాల భూమి ఉండేది. కాంగ్రెస్ వస్తే ధరణి , రైతుబంధు ఉండదు. మళ్లీ రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగడే. గతంలో భూములు పట్టాచేయించుకునేందుకు వీఆర్‌వో దగ్గరికి ఎన్ని రోజులు తిరిగినా పని కాకపోయేది. సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన ధరణితో సులభమైన పద్ధతిలో స్లాట్ బుక్ చేసుకొని పది నిమిషాల్లో భూమి రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నరు. ఎన్నికల వేళ కాంగ్రెస్ నాయకులు వచ్చి మాయమాటలు చెబుతున్నరు. ఇకపై వారి ఆటలు సాగవు. మంచిగ పరిపాలించే కేసీఆర్ సార్ మళ్లీ రావాలి. ముఖ్యమంత్రిగా ఆయనే ఉండాలి. రైతులు సుఖంగా ఉంటున్నరు. ధరణితో భూసమస్యలు తగ్గినయ్. సీఎం కేసీఆర్ పుణ్యమాని ఆన్‌లైన్‌లో హాయిగుంటే భూమి తెలిసిపోయే. ఎవరెన్ని చెప్పినా కేసీఆర్ వెంటే రైతులు ఉంటరు.

వాడ్డె కళావతి, మహిళా రైతు, కాలనీగూడ

కాంగ్రెస్ అంటే కరెంట్ కోతలే..

కెరమెరి, నవంబర్ 25 : కాంగ్రెస్ హయాంలో కరెంట్ సమస్య కళ్లారా చూసినం. వాళ్ల పాలనలో అన్ని కోతలే. గతంలో త్రీఫేజ్ కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉండే. కొన్ని రోజులు పగలు, మరికొన్ని రోజులు రాత్రి పూట సప్లై ఇచ్చేవారు. 4 గంటల పాటు త్రీఫేజ్ సప్లై ఉంటే అదికూడా సరిగ్గా వచ్చేది కాదు. మధ్యలో కోతలు కూడా విధించేది. లోవోల్టేజితో మోటర్లు కాలిపోయేవి. విద్యుత్ నిబ్బందికి చెప్పినా ప్రయోజనం ఉండేది కాదు. రాత్రి పూట ఏ సమయానికి కరెంట్ వస్తుందోనని చేనులోనే ఉంటూ పడిగాపులు కాసేటోళ్లం. గిప్పుడు కూడా కాంగ్రెస్ నేతలకు కరెంట్‌పై ఇంకా అవగాహన రాకపోవడం దురదృష్టకరం. ఎవుసానికి 3 గంటల కరెంట్ ఇస్తే చాలంటున్నారు. ఎవుసానికి ఎన్ని గంటల కరెంట్ అవసరమో రైతుకు తెలుసు కానీ, కాంగ్రెసోళ్లకు ఏం తెలుసు..? కేవలం రాజకీయ పబ్బం గడిపేందుకు నోటికొచ్చినట్లు మాట్లాడితే సరిపోదు. బీఆర్ఎస్ సర్కార్ వల్ల రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంట్ అందుతోంది. **-షేక్ యూసుఫ్, రైతు ఝరి**

3 గంటల కరెంటొద్దు.. 10 హెచ్‌పీ మోటర్లొద్దు..

కర్షకులపై కక్ష గట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

● మళ్లీ గోస పడడానికి సిద్ధంగా లేమని రైతుల మండిపాటు ● హస్తం గుర్తుకు అవకాశమిస్తే షాక్ తగలడం ఖాయమని వెల్లడి

కరెంట్ కోతలు పెడుతమని, కక్ష కట్టిన కాంగ్రెస్‌పై కర్ష కలోకం కన్నెర్ర జేస్తున్నది. ఉష్ణ మండ ఆంధ్రప్రదేశ్ పాలనలో కరెంట్ కోతలతో అలిగోసపడ్డమని, చేల వద్ద నీటి పారుకం పెట్టడానికి కరెంటు కోసం ఎదురుచూస్తూ పనాడు కంటి నిండా నిద్రపోలేదని, ఇప్పుడు బలి తలచుకుంటనే భయమైతుందంటున్నారు. ఎవుసానికి 24 గంటలు దండగ.. మూడు గంటల కరెంట్‌తో మస్తుగా ఎవుసం చేసుకోవచ్చు అంటున్నారని.. గట్టైతే పాలనమడే మళ్ల పారుతది. పాలం మొత్తం నీళ్లు అందవంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకునేందుకు మస్తు పైసలైతయని, అది పెడితే నెల రోజుల్లోనే బోర్లు, బావులు అడుగంటి పోతాయంటున్నరు. రైతులను ముంచే ముచ్చట కాంగ్రెస్ పార్టీ బంద్ పెట్టాలంటున్నరు. ఎప్పుడేం చేయాలో.. వ్యవసాయం ఎట్లా చేయాలో మాకు తెలుసునంటున్నారు. పొరపాటున వాళ్లకు ఓటేస్తే మాకు కరెంట్ షాక్ తగలడం ఖాయమని హెచ్చరిస్తున్నరు. మూడు గంటల కరెంటొద్దు.. 10 హెచ్‌పీ మోటార్లు వొద్దు.. కాంగ్రెస్ కటిక చీకట్లు అసలే వొద్దు.. రేవంత్‌రెడ్డి దోపిడీ మా కొద్దు అని తేల్చిచెప్తున్నరు. రైతులకు ఇప్పుడు వస్తున్న 24 గంటల కరెంటే బాగుందని, మరోసారి సీఎంగా కేసీఆర్‌ను చేసుకోవాలని చెప్తున్నరు.

- కుమ్రం భీం ఆసిఫాబాద్, నవంబర్ 25(నమస్తే తెలంగాణ)

ఇగ కన్నీళ్లే మిగులుతయ్..

రెబ్బెన, నవంబర్ 25 : 3 గంటల కరెంటు అంటే వ్యవసాయాన్ని దూరం చేసుకున్నట్లే. రైతులకు కన్నీళ్లు తప్ప ఏమీ మిగలదు. 10 హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న విషయం. రైతులంతా ఆర్థిక భారం మోయలేని పరిస్థితి. తెలంగాణ సర్కారు అందిస్తున్న 24గంటల విద్యుత్‌తో పాలాలకు సరిపడా నీళ్లు పెట్టుకుంటున్నం. కాంగ్రెస్ నాయకులు అంటున్న 3 గంటల కరెంట్, 10 హెచ్‌పీ మోటర్‌తో రైతులు బాగుపడరు. పాలాలు ఎండిపోవడం ఖాయం. తెలంగాణ సర్కారు కంటే ముందు కాంగ్రెస్ సర్కారు ఉండే, కరెంట్ కోసం అప్పుడు పడ్డ బాధలు ఇప్పుడిప్పుడే మర్చిపోతున్నం. మళ్లీ 3 గంటల విద్యుత్ చాలు అంటూ బయలు దేరిన కాంగ్రెసోళ్ల మాటలు ఎవ్వరు నమ్మే స్థితిలో రైతులు లేరు. **- మడే చిన్నయ్య, రైతు, రోళ్లపహాడ్**

ఇంకా యాదికుంది..

జైనూర్ నవంబర్ 25 : కాంగ్రెసోళ్ల రాజ్యంలో రైతులు చెప్పుకోలేని బాధలు పడ్డరు. కరెంట్ కష్టాలు రైతులకు గడ్డుకాలం వంటి పరిస్థితులు ఇంకా మరిచిపోలే. కరెంటు కోసం కాంగ్రెసోళ్ల పాలనలో ధర్నాలు రాస్తారోకోలు చేసినా. వాళ్లు మాత్రం కన్నొడ్డి నుడలే. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల పాటు కరెంటు ఇస్తే కాంగ్రెసోళ్లు ఓర్వడం లేదు. ఇది వాళ్లకు అసలే గిట్టుతలేదు. వాళ్లు అధికారంలోకి వస్తే మూడు గంటలే కరెంటు ఇస్తామని చెప్తుండ్రు. ఇక వాళ్లకు ఓట్లు ఎట్లొచ్చుడు. వాళ్లను ఊళ్లోకి రాణిచ్చుడే గొప్పు. రైతులకు నష్టం చేసే కాంగ్రెస్ చేతిలో దగా పడడాన్ని జీర్ణించుకోలేం. గిసోంటోళ్లకు బుద్ధిబెబుతం మళ్లీ మా కేసీఆర్‌కే మా ఓటు వేస్తాం. కాంగ్రెస్ అచ్చేది లేదు.. నచ్చేది లేదు వాళ్లను మేము నమ్మం. **- సీడాం గున్వంత్‌రావ్, గౌరి కోలాంగూడ**

కాంగ్రెస్‌కు ఓటేస్తే గడ్డు కాలమే..

జైనూర్ నవంబర్ 25 : తెలిసీ తెలియక అమాయకత్వంతో కాంగ్రెస్‌కు ఓటేస్తే వచ్చేది గడ్డు కాలమే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల పాటు ఉచిత కరెంటిస్తున్నం. అతి తక్కువ ధరలకు పరువులు విత్తనాలు సప్లైచేసి అదుకుంటున్నరు. ఇంతకుముందు పంట సాగుకోసం పైసర్లేక దళారుల వద్ద అప్పు జేసి, దిగుబడి సరిగ్గా రాక అప్పులు తిరిగి చెల్లించాలంటే తంటాలు పడుతుండే వాళ్లం. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కష్టాలు దూరమయ్యాయి. 24 గంటలు ఉచిత కరెంటిచ్చి ఆదుకున్న దేవుడు కేసీఆర్. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్కు ఓటు వేస్తే మళ్లీ 70 ఏండ్ల వెనకకుపోతాం.కేసీఆర్ 24 గంటల కరెంటు ఇస్తుండు .1.50 లో మిర్చి పంట సాగుజేస్తున్న సార్ కి రుణపడి ఉంటం. మళ్లీ కేసీఆర్‌కే మా ఓటు. **- గుగ్గే మారుతి, జగన్నాథ్‌గూడ**

భూముల రక్షణకు వజ్రాయుధం ధరణి

రెబ్బెన, నవంబర్ 25 : బీఆర్ఎస్ సర్కారు ధరణి తెచ్చిన తర్వాతనే భూములకు రక్షణ వచ్చింది. గత ప్రభుత్వాల హయాంలో భూములకు రక్షణ లేకుండా ఉండేది. ధరణి పోర్టల్‌తో రైతులకు న్యాయం జరిగింది. తహసీల్ కార్యాలయంలో భూముల రిజిస్ట్రేషన్‌లు వెంటనే అవుతున్నాయి. కాంగ్రెసోళ్లు ఈ ధరణిని బంగాళాఖాతంలో కలుపుతమని అంటున్నరు. వాళ్లకు దాని విలువ తెలుసదు. మళ్లీ దళారుల రాజ్యం పేదల భూములు గంజుకుందమని చూస్తున్నట్లున్నరు. ధరణి ఎత్తివేస్తే రైతుల భూములకు రక్షణ ఉండదు. ధరణి తీసివేయడం అంటే పైరవీకారుల రాజ్యం తేవడమే. ధరణి తీసేస్తే రైతుల నుంచి తీవ్ర ప్రతిఘటన తప్పదు. కేసీఆర్ సీఎంగా ఉంటేనే రైతులకు మేలు జరుగుతుంది.

- గాజుల రవీందర్, రైతు, తక్కలపల్లి